దేశానికే మార్గదర్శి బీఆర్ అంబేడ్కర్



అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్, మున్సిపల్ చైర్‌పర్సన్ భవాని తదితరులు



తాడిపత్రిలో దళిత నాయకులతో కలిసి కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

గుంతకల్లుటౌన్: కోట్లాది మంది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన క్రాంతిమూర్తి, భవిష్యత్తు తరాలకు దిశానిర్దేశం చేసిన మార్గదర్శి డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ అని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఎమ్మెల్యే వైవీఆర్, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్.భవాని పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మెయిన్‌రోడ్డులోని అంబేడ్కర్ విగ్రహం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఎమ్మెల్యే వైవీఆర్ మాట్లాడుతూ బడుగు,బలహీనవర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగానే ఏపీ సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి జనరంజకమైన పాలన సాగిస్తున్నారన్నారు. బడుగు,బలహీన వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలను మంత్రులుగా నియమించి సామాజిక విప్లవానికి నాంది పలికిన ఏకైక సీఎం వైఎస్.జగన్ అని ఆయన కొనియాడారు. అనంతరం అంబేడ్కర్‌నగర్ కల్యాణ మండపంలో జరిగిన జయంతి వేడుకలకు హాజరయ్యారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు నైరుతిరెడ్డి, మైమూన్, కమిషనర్ బండిశేషన్న, మాజీ మున్సిపల్ చైర్మన్లు రామలింగప్ప, రామాంజినేయులు, జెడ్పీటీసీ కదిరప్ప, మార్కెట్‌యార్డు చైర్మన్ ఎస్‌వీఆర్.మోహన్, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, కోఆప్షన్ సభ్యులు, వార్డు ఇన్‌చార్జ్‌లు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

ప్రజా,దళిత సంఘాల ఆధ్వర్యంలో...

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను పట్టణంలోని బీజేపీ, టీడీపీ, బీఎస్పీ, సీపీఐ, సీపీఎం, న్యూడెమోక్రసీలతో పాటు ఎమ్మార్పీఎస్, దళిత ఐక్యవేదిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మోదినాబాద్, సిద్ధార్థనగర్ కాలనీలకు చెందిన ప్రజలు అంబేడ్కర్ చిత్రపటాన్ని పురవీధుల్లో ఊరేగించారు. స్వీపర్స్‌కాలనీకి చెందిన యువకులు పట్టణంలో పెద్ద ఎత్తున బైక్‌ర్యాలీ నిర్వహించారు.

యాడికి: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు కొనియాడారు. శుక్రవారం పంచాయతీ కార్యాలయంలో బొంబాయి రమేష్‌నాయుడు, యాడికి సర్పంచు అనూరాధ, ఉప సర్పంచు కాసా చంద్రమోహన్, ఎస్సీ సెల్ కన్వీనర్ శ్రీరాములు, కోనుప్పలపాడు, రాయలచెరువు, వేములపాడు గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ అధికారులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యాడికి ఉన్నత పాఠశాలలో ఎమ్మార్పీఎస్ నేతలు నరసింహులు, ఇన్నయ్య, సురేష్ రత్నం, విజయ్‌కుమార్, ఓబయ్య, బాలముని, జాషువా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు వెంకటనాయుడు, నాగరాజు, రామ్మోహన్, వార్డు సభ్యులు తిరుపతి, రామచంద్ర, బాల పెద్దయ్య, శ్రీధర్ పాల్గొన్నారు.

గుత్తి రూరల్: భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని మండల వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మహబూబ్ బాషా, బసినేపల్లి తండాలో సర్పంచ్ సుశీలమ్మ, ఎంపీటీసీ శంకరమ్మ, 13 సచివాలయాల్లో ఉద్యోగులు, ఆయా గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, ఈఓఆర్డీ శివాజీరెడ్డి, కార్యదర్శులు ధనలక్ష్మి, సాదిక్, వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ నాయకుడు లాలునాయక్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

పుట్లూరు: మండలవ్యాప్తంగా శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పుట్లూరులో వైఎస్సార్‌సీపీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నాగేశ్వరావు, నాయకులు రవి, రాజు, ఐక్యవేదిక సభ్యులు పెద్దయ్య, యేసు తదితరులు పాల్గొన్నారు.

గార్లదిన్నె: మండల కేంద్రంతో పాటు కల్లూరు, కోటంక, మర్తాడు, యర్రగుంట్ల, పెనకచెర్ల పెనకచెర్లడ్యాం, బూదేడులో శుక్రవారం అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గార్లదిన్నెలో వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరేంద్ర, ఎంపీపీ వెంకటనారాయణ, మాజీ ఎంపీపీ ప్రదీప్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కుంచం రామ్మోహన్ రెడ్డి, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ఎస్ఐ సాగర్, ఇల్లూరు సర్పంచు జయరాం, ప్రసాద్, ఓబిలేసు, కదిరప్ప, కుళ్లాయప్ప, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

శింగనమల: భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ అందరికీ ఆదర్శమని డీసీఎంఎస్ డైరెక్టర్ శ్రీరామిరెడ్డి అన్నారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని శింగనమలలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ యోగేశ్వరి, సర్పంచ్ నాగమునెమ్మ, మైనింగ్ డైరెక్టర్ జయసుధ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నగేష్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వెంకటనారాయణ, నాయకులు బండారు కుళ్లాయప్ప, రామచంద్ర, రామాంజనేయులు, రాజు తదితరులు పాల్గొన్నారు. శింగనమలలో అంబేడ్కర్ విగ్రహానికి ఎస్ఆర్ఐటీ వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, డైరెక్టర్ డా. సాయి చైతన్య కిశోర్, ఎస్సీ,ఎస్టీ సెల్ కో–ఆర్డినేటర్ డా. మేరిమాత, ఎస్ఎస్ఎస్ పీఓ చిన్న పుల్లయ్య, శింగనమల సర్పంచ్ నాగమునెమ్మ తదితరులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

గుత్తి: గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని గుత్తి, గుత్తి ఆర్ఎస్, చెట్నేపల్లిలో శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదట మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు, మున్సిపల్ చైర్ పర్సన్ వన్నూర్‌బీ, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు శ్రీనివాసరెడ్డి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వివిధ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు అంజి, అహోబిలేసు, మాదన్న, పెద్దన్న, సురేష్‌బాబు, సాలప్ప, దత్తు, సుభాష్, ఓబులేసు, ఇమ్మాన్యుయేల్ తదితరులు పాల్గొన్నారు. మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం(మేవా) ఆధ్వర్యంలో శుక్రవారం మజ్జిగ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అంతకు ముందు కొత్తూరులోని అనాథ ఆశ్రమంలో అల్పాహారం పంపిణీ చేశారు. తదనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు బ్రెడ్లు,పండ్లు, పాలు అందించారు.

పెద్దపప్పూరు: అంబేడ్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు ఆదినారాయణ, మండల అధ్యక్షుడు వీరనాగరాజు, సీపీఐ మండల కార్యదర్శి చింతా పురుషోత్తం పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు రామక్రిష్ణ, హనుమంతు, గురప్ప పాల్గొన్నారు.

పామిడి: దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేడ్కర్ భవనం వద్ద నిర్వహించిన కార్యక్రమానికి ఏడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ ఎం వీరాంజనేయులు మాట్లాడారు. అందరూ అంబేడ్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ఎమ్మార్పీఎస్ నేత మండ్ల రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానాన్ని సీఐ కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. నేతలు తూర్పింటి ఓబులేసు, ఏ వెంకట, చలపతి, కుమార్ ఉన్నారు.

నార్పల: అంబేడ్కర్ ఆశయా సాధనకు అందరూ కృషి చేయాలని అనంతపురం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పంచాయతీ కార్యాలయంలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అరిృంచారు. సర్పంచు మన్నీల సుప్రియ, ఎంపీపీ నాగేశ్వరావు, ఉప సర్పంచు గవ్వల శ్రీరాములు, మాజీ సర్పంచు ఖాదర్‌వలిఖాన్, దాడితోట బాషా, బాలనాగి బాలకృష్ణ, చికెన్ గోపాల్ పాల్గొన్నారు.

పెద్దవడుగూరు : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తహశీల్దార్ ఈరమ్మ, సీఐ రామకృష్ణ, యువనేత కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నగేష్, రామాంజినేయులు, సీపీఐ నాయకులు వెంకట్రాముడుయాదవ్, సూర్యనారాయణరెడ్డి తదితరులు పేర్కొన్నారు. శుక్రవారం పెద్దవడుగూరు, కండ్లగూడూరు, రావులుడికి, క్రిష్టిపాడు, చిత్రచేడులో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు.


అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి, ఉషశ్రీ చరణ్, ఎంపీ రంగయ్య, ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి తదితరులు

అంబేడ్కర్‌కు ఘన నివాళి

బుక్కరాయసముద్రం: మండల కేంద్రంలో శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతపురం తాడిపత్రి రహదారి పక్కన ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ఎంపీ తలారి రంగయ్య, పెనుకొండ ఎమ్మెల్యే శంకర నారాయణ, ఏపీ ప్రభుత్వ విద్య సలహాదారు అలూరి సాంబశివారెడ్డి, ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శమంతకమణి, ఏపీ నాటక అకాడమీ చైర్‌పర్సన్ రాగే హరిత, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగరత్నమ్మ, ఎంపీపీ సునీత, జెడ్పీటీసీ భాస్కర్, సొసైటీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, సర్పంచ్ పార్వతి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అంకే నరేష్, వైస్ ఎంపీపీ రామగోపాల్, ఉప సర్పంచ్ వరలక్ష్మి, ఎస్సీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్, జిల్లా అధికార ప్రతినిధి మిద్దె కుళ్లాయప్ప, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ కాటమయ్య, బలపనూరు అశోక్‌కుమార్, దళిత సంఘం నాయకులు, వైఎస్సార్ సీపీ శ్రేణులు పాల్గొన్నాయి.


ప్రజా సంఘాల నాయకులతో కలిసి ఐక్యత చాటుతున్న ఏడీసీసీబీ మాజీ చైర్మన్ వీరా

అంబేడ్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

తాడిపత్రి టౌన్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేడ్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్‌లో శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా ఎమ్మెల్యే అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అంబేడ్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దళిత సంఘ నాయకులతో కలసి కేక్ కట్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే అంబేడ్కర్ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన కృషిని కొనియాడారు. రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ సజ్జలదిన్నే రాజు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జాన్సన్, మున్సిపల్ కౌన్సిలర్లు రంగనాథరెడ్డి, చిన్ననాగిరెడ్డి, రాఘవేంద్ర, దళిత సంఘ నాయకులు గురుశంకర్, పెద్దిరాజు, బాబు, కంబయ్య, నాగభూషణం, సునీల్, శివయ్య, బింగి ప్రసాద్, రామాంజనేయులు, శివ, పక్కీరప్ప తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో నాయకులు నజీర్ అహ్మద్, ఫైజుల్లా తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ జబ్బార్‌మియా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. చింతల వెంకటరమణ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ బాణా నాగేశ్వర రెడ్డి, మిషన్ ఎడ్యుకేషన్ సంస్థ అధ్యక్షుడు బాలనరసింహులు, ప్రధాన కార్యదర్శి గంగరాజు, కోశాధికారి కంబగిరిస్వామి తదితరులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

క్లుప్తంగా

శింగనమలలో 41 డిగ్రీల ఉష్ణోగ్రత

శింగనమల: శింగనమలలో శుక్రవారం 41 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. మధ్యాహ్నం 12 గంటలకే 38 డిగ్రీల ఉష్ణోగ్రత చేరుకోవడంతో ప్రజలు బయటకు రావడానికి ఇబ్బందులు పడ్డారు. అప్పటి నుంచి పెరుగుతూ 41 డిగ్రీల ఉష్ణోగ్రతకు చేరుకుంది. 4 గంటల సమయం లోను 40 డిగ్రీలు ఉష్ణోగత్ర ఉండడంతో ప్రజలు ఎండ తీవ్రతకు అవస్థలు పడ్డారు. జిల్లాలో ఈ రెండు నెలలు శింగనమలలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడం విశేషం.

మహిళలకు చీరల పంపిణీ


మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న ఫయాజ్‌బాషా

తాడిపత్రి అర్బన్: రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఫయాజ్‌బాషా ట్రస్టు ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నేత హీరాపురం ఫయాజ్‌బాషా పేద మహిళలకు ఉచితంగా చీరలను పంపిణీ చేశారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో సుమారు 2 వేల మంది మైనార్టీ మహిళలకు చీరలను అందజేశారు. ఏటా రంజాన్ పండుగ సందర్భంగా ఫయాజ్‌బాషా ట్రస్టు కింద మౌజన్, ఇమామ్‌లకు రంజాన్ తోఫాతో పాటు పేద మహిళలకు ఉచితంగా చీరలను పంపిణీ చేస్తున్నట్లు ఫయాజ్‌బాషా తెలిపారు. వక్ఫ్‌బోర్డు అధ్యక్షుడు వలి, ఉపాధ్యక్షుడు మహబుబ్‌బాషా, నాయకులు చవ్వా రాజశేఖర్‌రెడ్డి, గురుప్రసాద్‌రెడ్డి, కౌన్సిలర్లు ప్రసాద్, వలి పాల్గొన్నారు.

రైతుపై కుక్క దాడి

గుత్తి రూరల్: ఇసురాళ్లపల్లిలో ఓ రైతుపై శుక్రవారం కుక్క దాడి చేసి గాయపరిచింది. రైతు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన రైతు ఆదినారాయణరెడ్డి గ్రామ శివారులో ఉన్న పొలానికి వెళ్లాడు. పొలంలో పనులు చేసుకుంటూ ఉండగా గ్రామంలో నుంచి వచ్చిన కుక్క ఒక్కసారిగా రైతుపై దాడి చేసింది. గాయపడిన రైతును గుత్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

తప్పిన ప్రమాదం

గుత్తి రూరల్: బసినేపల్లి శివారులో గుత్తి–పత్తికొండ మార్గంలో శుక్రవారం లారీ బోల్తాపడిన ఘటనలో ప్రమాదం తప్పింది. స్థానికులు తెలిపిన వివరాలు..పత్తికొండ నుంచి గుత్తి వైపునకు వస్తున్న లారీ బసినేపల్లి గ్రామ శివారులో మలుపులో వేగంగా వెళ్తూ అదుపు తప్పి బోల్తా పడింది. ఘటనలో డ్రైవర్, క్లీనర్ సురక్షితంగా బయటపడ్డారు. రోడ్డుపై మలుపు గమనించకుండా లారీ అతి వేగంతో వెళ్లడంతోనే ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు.

ఏటీఎం, నగదు అందజేత

పామిడి: పామిడిలో ఏటీఎం, పాన్‌కార్డులు, నగదు పోగొట్టుకున్న బాధితునికి శుక్రవారం సీఐ కిరణ్‌కుమార్‌రెడ్డి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అందజేశారు. సంచుల వ్యాపారం నిర్వహించే స్థానిక షాదీఖానా వీధికి చెందిన షెక్షావలికి పాన్‌కార్డు, ఏటీఎం కార్డులతో పాటు రూ.8 వేల నగదు పోగొట్టుకున్నాడు. అవి పెద్దవడుగూరు పోలీస్‌స్టేషన్‌లో పనిచేసే కానిస్టేబుల్ సురేష్‌కు దొరికాయి. దీన్ని ఆయన సీఐకు అందజేశారు. సీఐ కార్డులోని అడ్రస్ మేరకు బాధితున్ని స్టేషన్‌కు పిలిపించి వాటిని అందజేశారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

గుంతకల్లు రూరల్: ఇమాంపురం, కదిరిపల్లి గ్రామాల్లో శనివారం మధ్యాహ్నం 3.30 గంటలకు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జాషువా శుక్రవారం తెలిపారు. ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి హాజరవుతారన్నారు. మండల స్థాయి అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, నోడల్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొనాలని కోరారు.

యాడికి: మండలంలోని చందన గ్రామంలో శనివారం మధ్యాహ్నం 3 గంటలకు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి శుక్రవారం తెలిపారు. తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి హాజరవుతారన్నారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

తాడిపత్రి టౌన్: పట్టణంలోని 34వ వార్డు పప్పూరు రోడ్డు సాయిబాబా ఆలయం వద్ద నుంచి శనివారం ఉదయం 7: 30 గంటలకు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం జరగనుంది. అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు కోరాయి.

ఇఫ్తార్ విందు


విందు వడ్డిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రి టౌన్: స్థానిక జయనగర్ కాలనీలోని మసీద్‌లో శుక్రవారం రాత్రి వైఎస్సార్ సీపీ నేత ఆకుల పెద్దనాగిరెడ్డి, ఆయన సోదరుడు 19వ వార్డు వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ ఆకుల చిన్ననాగిరెడ్డి ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి హాజరై స్వయంగా భోజనం వడ్డించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, ముస్లింలు పాల్గొన్నారు.

జగనన్నతోనే అన్ని వర్గాల అభ్యున్నతి

- ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి


సంక్షేమ లబ్ధిని మహిళలకు వివరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రి టౌన్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తోనే అన్ని వర్గాల అభ్యున్నతి సాధ్యమని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. స్థానిక 15వ వార్డు పరిధిలోని అంబేడ్కర్‌నగర్, వాంబే కాలనీలో శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. లలిత మెగా మహల్ వద్ద ఎమ్మెల్యేకు నాయకులు, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు స్వాగతం పలికారు. వార్డు వైఎస్సార్ సీపీ నాయకులు హరినాథరెడ్డి, పక్కీరప్ప, నాగాంజనేయులు(అంజి), దూల రఘు, బాలకుళ్లాయిప్ప లతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్లలో ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించారు. స్థానికులు పింఛన్లు, ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరగా తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సచివాలయ సెక్రటరీలను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని గెలిపించి మరోసారి జగనన్నను సీఎంని చేసుకుందామని పిలుపునిచ్చారు. సచివాలయ వ్యవస్థ ద్వారా లక్షల సంఖ్యలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. ఏపీ సీడ్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కంచెం రామమోహన్‌రెడ్డి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ సజ్జలదిన్నే రాజు, మాజీ ఎంపీపీ సుంకిరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జాన్సన్, నాయకులు ఆకుల పెద్దనాగిరెడ్డి, శివయ్య, శ్రీరాములు, నరసింహారెడ్డి, బింగి ప్రసాద్, హరీష్‌రెడ్డి, ఆప్పా లక్ష్మీనారాయణ, కాశీ, బాబయ్య, ప్రసాద్, బాలిరెడ్డి, వెంకటేసు, జావీద్, పరమేష్, వేణు, మాబాషా(ఘోరా), మున్సిపల్ డీఈ వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హాజీవలి ఉరుసు

పెద్దపప్పూరు: పెద్దయక్కలూరులో హాజీవలి స్వామి ఉరుసు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జామున పెద్దయక్కలూరులో తెల్లవారుజామున ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల మల్లెలతో అలకంరించిన పూలదాండినీని పురవీధుల్లో మేలతాళాలతో ఊరేగించి స్వామికి సమర్పించారు.

క్రీడలను ప్రోత్సహించాలి

యల్లనూరు: ప్రతి ఒక్కరూ క్రీడలను ప్రోత్సహించాలని డీఎస్పీ వీఎన్‌కే చైతన్య పేర్కొన్నారు. మండల కేంద్రంలో మండల కేంద్రంలో వినోద్ క్రికెట్ టోర్నీలో భాగంగా శుక్రవారం పోలీసు జట్టు, కొండాపురం జట్టు మధ్య జరిగిన మ్యాచ్‌ను ఆయన ప్రారంభించారు.

ప్రభుత్వానికి అండగా నిలవండి


యాడికి మండలం పుప్పాలలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

యాడికి: సుపరిపాలన అందిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి అండగా నిలబడాలని సచివాలయ కన్వీనర్ దొడ్డి దేవేంద్ర ప్రజలను కోరారు. శుక్రవారం పుప్పాల గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటి యజమానులతో మాట్లాడి మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను అతికించారు. నాయకులు ప్రసాద్, లక్ష్మిరంగారెడ్డి, వలంటీర్లు గృహసారథులు పాల్గొన్నారు.

పామిడి: ప్రజా సమస్యల తక్షణ పరిష్కారమే ధ్యేయంగా సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లతో కలిసి సమన్వయంతో పనిచేయాలని మండల సచివాలయాల పట్టణ, రూరల్ కన్వీనర్లు బీ ఆసిఫ్, ఎం కుమార్‌రెడ్డి, ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎల్ మధుసూదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పామిడితో పాటు పలు గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం చేపట్టారు.

పుట్లూరు: అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందజేస్తున్నారని తక్కళ్లపల్లి సర్పంచ్ మహేశ్వరరెడ్డి అన్నారు. శుక్రవారం తక్కళ్లపల్లి గ్రామంలో 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం నిర్వహించారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన అవసరం

గుంతకల్లు రూరల్: అగ్ని ప్రమాదాల నివారణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆర్డీఓ రవీంద్ర సూచించారు. శనివారం స్థానిక ఫైర్ స్టేషన్ ఆవరణలో అగ్నిమాపకశాఖ జిల్లా సహాయ అధికారి కేపీ లింగమయ్య ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించారు. ఈసందర్భంగా అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్లును ఆవిష్కరించి మాట్లాడారు. వేసవిలో అగ్నిప్రమాదాలు జరిగేందుకు ఎక్కువ ఆస్కారం ఉన్న నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా అగ్నిప్రమాదాల నివారణలో ఉపయోగించే వివిధ రకాల వస్తువుల గురించి అగ్నిమాపకశాఖ జిల్లా సహాయ అధికారి వివరించారు. కౌన్సిలర్ మెహరున్నీసా బేగం, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి, అంగన్‌వాడీ టీచర్లు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

తాడిపత్రి టౌన్: స్థానిక అగ్నిమాపక కార్యాలయంలో శుక్రవారం అగ్నిమాపక వారోత్సవాలను ఆర్టీసీ డీఎం శంకర్, ఫైర్ ఆఫీసర్ మోహన్‌బాబు ప్రారంభించారు. అనంతరం ప్రమాదం సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మాక్ డ్రిల్ ద్వారా ఫైర్ ఆఫీసర్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం పట్టణంలోని అశోక్‌పిల్లర్ నుంచి గాంధీసర్కిల్ సీబీరోడ్డు మీదగా అంబేడ్కర్ సర్కిల్ వరకు విద్యార్థులతో కలసి ర్యాలీ నిర్వహించారు. బీటెక్ విద్యార్థులు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ


మృతుల కుటుంబ సభ్యులకు నగదు అందిస్తున్న ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి

గుత్తి: జక్కల చెరువు వద్ద గురువారం బైక్‌ను లారీ ఢీ కొన్న ప్రమాదంలో గుంతకల్లు మండలం దంచెర్లకు చెందిన నాగేంద్ర, రాణి దంపతులు మృతి చెందిన విషయం విదితమే. గుంతకల్లు ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి శుక్రవారం గుత్తి ప్రభుత్వాసుపత్రికి చేరుకుని నాగేంద్ర, రాణి మృత దేహాల వద్ద నివాళులర్పించారు. మృతుల కుమార్తెలు దీనా, సుగుణ, మణి కుమారిని ఓదార్చారు. తాను అండగా ఉంటానని భరోసా కల్పించారు. అనంతరం అంత్యక్రియల కోసం రూ.15 వేలు అందజేశారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నేత శ్రీనివాసరెడ్డి, పట్టణ, మండల కన్వీనర్లు పీరా, గోవర్ధన్‌రెడ్డి, దంచెర్ల సర్పంచు నారాయణస్వామి, మార్కెట్ యార్డు చైర్మన్ ఎస్వీఆర్ మోహన్, ఎంపీటీసీ పరుశురాముడు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రి టౌన్ : చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తనయుడు, యువనేత కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి ప్రజలను కోరారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆశీస్సులతో తాడిపత్రి పట్టణం తహసిల్దార్ కార్యాలయం, వైఎస్సార్ సర్కిల్, కొత్త కూరగాయల మార్కెట్టు వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాలను శుక్రవారం కేతిరెడ్డి హర్షవరన్ధన్‌రెడ్డి ప్రారంభించారు. వేసవిలో దాహార్తి తీర్చడానికి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని హర్ష తెలిపారు. అనంతరం వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో కలసి మంచి నీరు, మజ్జిగను ప్రజలకు పంపిణీ చేశారు. ఏపీ సీడ్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కంచెం రామమోహన్‌రెడ్డి, కౌన్సిలర్లు చిన్ననాగిరెడ్డి, రాఘవేంద్ర, రంగనాథరెడ్డి, మాజీ కౌన్సిలర్లు బాబు, వరదలయ్య, డీవీకుమార్, నాయకులు బాబా, జావీద్, మాబాషా, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

మోదీ ప్రజావ్యతిరేక విధానాలపై ప్రచార భేరి

గుంతకల్లు: సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో మోదీ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రచార భేరి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు ప్రధాన రహదారిపై ర్యాలీగా అంబేడ్కర్ విగ్రహం వద్దకు చేరుకుని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళుర్పించారు. అక్కడ నుంచి పొట్టిశ్రీరాములు సర్కిల్ చేరుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 9 ఏళ్లుగా మోదీ ప్రభుత్వం మత విద్వేషాలు రెచ్చగొడుతోందని ఆరోపించారు. కార్పొరేట్ సంస్థలకు ప్రజల సంపదను దోచిపెడుతుందని విమర్శించారు. సీపీఐ నాయకులు బి.గోవిందు, ఎం.వీరభద్రస్వామి, గోపీనాథ్, రాము, సీపీఎం నాయకులు బి.శ్రీనివాసులు, మారుతి, కేవీపీఎస్ నేత జగ్గిలి రమేష్, మహిళా నేత శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

కిరాణా దుకాణంలో చోరీ

గుత్తి: పట్టణంలోని కటిక బజారులో బాబా ఫకృద్దీన్ కిరాణా దుకాణంలో చోరీ జరిగింది. వివరాలు.. దుకాణం యజమాని బాబా ఫకృద్దీన్ గురువారం రాత్రి 9 గంటల సమయంలో దుకాణం మూసి ఇంటికి వెళ్లాడు. అర్ధరాత్రి దొంగలు షాపు షట్టర్‌కు వేసిన తాళాలు పగల గొట్టి లోపలికి వెళ్లారు. అక్కడ సీసీ కెమెరాలను ధ్వంసం చేశారు. అయితే ఏఏ వస్తువులు ఎత్తుకెళ్లారనే విషయం తెలియాల్సి ఉంది. ఘటనపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.